విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు



# ఐరన్ ఓర్ సప్లయి పెంచాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్‌లో బి.ఎఫ్. 3ని త్వరగా ప్రారంభించడానికి ఐరన్ ఓర్ సప్లై పెంచాలని కోరుతూ ఎన్.ఎం.డి.సి, ఇ.డి ఆపరేషన్స్ భాగం వెంకటేశ్వర్లుని వైజాగ్ స్టీల్ గుర్తింపు యూనియన్ (ఏఐటీయూసీ) మిత్రపక్షాల ఆధ్వర్యంలో వినతి అందజేశారు. భవిష్యత్తు అవసరాలకు, ప్రస్తుత 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తికి తగ్గ ఓర్ సరఫరా చేయాలని, పబ్లిక్ సెక్టర్ నుంచి పబ్లిక్ సెక్టార్‌కు సరఫరా చేయడం మూలంగా పబ్లిక్ సెక్టర్‌లను బలోపేతం చేయడానికి దోహదపడుతుందని అన్నారు. రాబోయే కాలంలో రెండు కంపెనీలు పరస్పరం సహకరించుకుంటూ అభివృద్ధి పథంలో పయనించడానికి మార్గం సుగమం చేయాలని అన్నారు. భాగం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్లరీ పైప్ లైన్లు కూడా వేసి మెటీరియల్ సప్లై చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీజీఎం యు.శ్రీధర్, జీఎం రామెటీరియల్స్ గౌతమ్, గుర్తింపు యూనియన్ మిత్రపక్షాల నుండి జె.రామకృష్ణ, అదనపు

ప్రధాన కార్యదర్శి, ఏ.మసేన్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.డేవిడ్, కే.శ్రీనివాస నాయుడు, ఈశ్వరరావు, నమ్మి సింహాద్రి, జ్యోతి ప్రసాద్, బిఎంఎల్ నాయుడు, బాబా, టీ.ఎస్.ఎన్.సైన్ బాబు, డి.దేవుడు, సీతారామరాజు, త్రినాథ్, రత్నాజీ, కృష్ణం నాయుడు, ఎస్.శ్రీనివాస్, జగదీష్, మొల్లి రమణ, ఎదురు శీను, శివప్రసాద్, చప్పిడి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు రాజకీయ పోరాటమే శరణ్యం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాజ్యాంగ పరిరక్షణ కోసం రాజకీయ పోరాటం చేయాలని ఏఐడీఆర్ఎం జాతీయ అధ్యక్షులు ఏ రామ్మూర్తి అన్నారు. బుధవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగం కల్పించిన దళిత హక్కుల రక్షణకు సామాజిక న్యాయం కోసం అనే అంశంపై సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ పాండిచ్చేరి ప్రభుత్వంతో పోరాడి అనే హక్కులను సాధించుకున్నామన్నారు. మెడికల్ విద్య వరకు ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించామన్నారు. విదేశాల్లో చదువుకునే దళితులకు 90% ఆర్థిక సహాయం, ఇల్లు నిర్మించుకునే వారికి 5.50 లక్షలు, కులాంతర వివాహానికి రెండున్నర లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. డిసెంబర్ 4న ఢిల్లీలో 350 దళిత సంఘాలతో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో దళిత్ సోషల్ ముక్తి మంచ్ జాతీయ కార్యదర్శి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఏఐడిఆర్ఎం జాకీ కార్యదర్శి ఎ.రామ్మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లేపల్లి లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, డీబీఎస్ఈ రాష్ట్ర అధ్యక్షులు బి.చిట్టిబాబు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సుబ్బారావు, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ్‌రావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్‌రావు, ఐడీజేయు రాష్ట్ర అధ్యక్షుడు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగవేలంలో అప్పన్న ఖజానాకు రూ.1.20 కోట్లు ఆదాయం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు బుధవారం విజయరామ సత్రంలో జరిగిన బహిరంగ వేలంలో సింహాద్రినాథుని ఖజానాలో రూ.1,20,58,800 కోట్లు ఆదాయం లభించింది. ఇన్‌చార్జ్ సహాయ కార్యనిర్వహణాధికారి పి.నరసింగరావు, పర్యవేక్షకులు వై.అప్పారావు, రాజ్యలక్ష్మి, గాయత్రీ, దేవాదాయ శాఖ నుండి చిన్న ఆలయాల కార్యనిర్వహణాధికారి నీలిమ, పాలకమండలి సభ్యులు, ఇతర సిబ్బంది, సమక్షంలో 75 మంది పాటదారులు పాల్గొన్నారు. కొండ దిగువ శ్రీదేవి కాంప్లెక్స్‌లో ఉన్న 1 నుండి 20 దుకాణాలకు రూ.77,77,777 లక్షలు కొండపైన చెప్పులు భద్రపరచుటకు రూ.36,38,800లకు, కాఫీ మిషన్ ద్వారా

విక్రయించుటకు రూ.30,018లు బహిరంగవేలం జరిగింది. టోల్ గేట్ వేలం రద్దు చేయటం జరిగింది. హెచ్చుపాట పాడిన వారు బహిరంగవేలం తేదీ నుండి వారం రోజుల్లో పాట పాడిన మొత్తంలో 1/3వంతు మొత్తాన్ని చెల్లించాలి.

## ఏపీకి జగనన్న ఎందుకు కావాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: జగనన్నతోనే జన రంజక పాలన సాధ్యమని జెడ్పీటీసీ లాల రాంబాబు అన్నారు. బుధవారం మండలంలో కొండకర్ల గ్రామంలో ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, కో జడ్పిటిసి నర్మాల కుమార్, మండల పార్టీ నాయకులు దేశంశెట్టి శంకరరావు, పిన్నంరాజు వాస పాల్గొన్నారు.

పరవాడ: మండలంలోని నాయుడుపాలెంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలా వెంకట పద్మలక్ష్మి పథకాల జగన్ ఫోటోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చేందుకు నవరత్నాలను రూప కల్పన చేసి అమలు చేశారన్నారు. నాయుడుపాలెం సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ అమర్చిన డిస్ప్లే బోర్డుని ఆవిష్కరించారు. అంతకు ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మంచిని, నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి లబ్ధిదారునికి ప్రత్యక్షంగా పరోక్షంగా చేకూర్చిన లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటివరకు సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ జగన్‌కు అండగా నిలవాలని వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి కోరారు. జి.మాడుగుల మండలం పెదలోచలి గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగన్ బోర్డులు ప్రారంభించి పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ప్రెసిడెంట్ మత్స్యకొండం నాయుడు, మండల కన్వీనర్ కళ్యాణ్, సర్పంచ్ చిన్నమి, సీనియర్ నాయకులు వరలక్ష్మి, నరసింహ మూర్తి, మత్యంనాయుడు పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కులు, చట్టాల అమలుకు కృషి చేయండి

విశాలాంధ్ర - చింతపల్లి: ఆదివాసీ గిరిజనుల హక్కులు, చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కాంగ్రెస్ నాయకులు పోస్టు కార్డు ఉద్యమం తలపెట్టారు. అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. బోయవాల్మీకిలను గిరిజన తెగలో చేర్చుట, జీవో నెంబర్ 3 సుప్రీం కోర్టు కొట్టి వేత, ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా గిరిజన ప్రాంతాలలో శత శాతం ఉద్యోగాలు గిరిజనులకు చెందాలని, గిరిజనులకు చెందవలసిన పోస్టులను ఎటువంటి ఆంక్షలు లేకుండా గిరిజనులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సూరిబాబు, గోపీనాథ్, గురుమూర్తి, సత్యనారాయణ, సింహాద్రి ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ మహోత్సవాలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - మల్కాపురం: ఈ నెల 26వ తేదీ ఆదివారం జరగనున్న రాధాకృష్ణ మహోత్సవములు విజయవంతం చేయాలని విశాఖపట్నం జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓమి సన్యాసిరావు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మల్కాపురం విజ్ఞాన మండలి యాదవ సంఘం కళ్యాణ మండపంలో పారిశ్రామిక ప్రాంత ఏడు వార్డుల యాదవ సంఘం సమావేశాన్ని పశ్చిమ నియోజకవర్గం యాదవ సంఘం అధ్య క్షులు నమ్మి అప్పల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడు వార్డుల యాదవ సంఘం నాయకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: ఖరీఫ్ కాలంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి లక్ష్యంగా నిర్దేశించామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో పాడేరు డివిజన్ వ్యవసాయాధి కారులతో బౌతికంగాను, రంపచోడవం, చింతూరు డివిజన్ల పరిధిలోని అధికారులతో వర్చువల్ గాను సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 46 వరి కోను గోలు కేంద్రాలు, 25 రాగుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసా మన్నారు. వరికి క్వింటాకు రూ.2183లు, రాగులకు రూ.3846లు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 30 వేల మెట్రిక్ టన్నులు వరి, 5 వేల మెట్రిక్ టన్నుల రాగులు కొనుగోలు చేయడానికి లక్ష్యం నిర్దేశించామని చెప్పారు. వ్యవసాయాధికారులు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి

కృషి చేయాలని సూచించారు. ఈనెల 27వ తేదీ నుండి రాగులు కొనుగోలు చేయాలని స్పష్టం చేసారు. వర్చువల్ విధానంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, రంపచోడవరం పీఓ సూ రజ్ గనోరే, పౌర సరఫరాల శాఖ డి.ఎం. బి.గణేష్, డిఎస్ఓ శ్యామ్ కుమార్, జిల్లా వ్యవసా యాధికారి ఎస్.బి.ఎస్. నంద్, పాడేరు, చింతపల్లి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బొడ్డు వెంకటరమణకు ఘన నివాళులు

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఎ.ఎల్.పురం అంబేద్కర్ కాలనీలో సీపీఐ మాజీ ఎంపీపీ కామ్రేడ్ బొడ్డు వెంకటరమణ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా బొడ్డు వెంకట రమణకు సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ఘన నివాళులర్పించారు. విద్యార్థి, యువజన రంగంలో పనిచేసి స్నేహితులు, బంధువులతో స్నేహపూర్వకంగా ఉంటూ ప్రజానాట్యమండలి గాయకుడిగా, కమ్యూనిస్టుగా మంచి పేరు సంపాదించుకొన్నారని పేర్కొన్నారు. 2006లో గొలుగొండ మండల ఎంపీపీగా పనిచేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు వెన్నుదన్నుగా ఉంటూ సేవలందించారని కొనియాడారు. ఈ సంస్మరణ

సభకు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురు బాబు, మండల కార్యదర్శి మేకా భాస్కర్‌రావు, వి. బాలరాజు, కె.రాంబాబు, కొయ్యూరు మండల సీపీఐ నాయకులు మాజీ సర్పంచ్ కూడా కొండమ్మ, వియ్యపు నానాజీ, ఇరువాడ రాజు, చల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోల రేష్ డ్రైవింగ్‌పై కట్టడి చేస్తాం

## మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలోని సంగం శరత్ థియేటర్ సమీపంలో స్కూల్ ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో చికిత్స పొందుతున్న చిన్నారులను మంత్రి అమర్నాథ్‌తో కలిసి వైసీపీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి పరామర్శించారు. బేతని స్కూల్‌కు చెందిన 8 మంది విద్యార్థులు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని అన్నారు. వైద్యం కోసం ఐదుగురిని సెవెన్ హిల్స్ ఆస్పత్రికి తీసుకువచ్చారని తెలిపారు. ఇందులో ఇద్దరు సిస్టర్స్ ఉన్నారని, అందులో ఒక విద్యార్థి సురక్షితంగా బయటపడగా మరో విద్యార్థి తలపై తీవ్రమైన గాయం అయ్యిందని, ఆపరేషన్ చేస్తున్నారని పేర్కొన్నారు. సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వైసీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు పరామర్శించారు. అనంతరం వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆటో డ్రైవర్ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నట్లు సుబ్బారెడ్డి తెలిపారు. అలాగే రైల్వే ఆసుపత్రిలో మరో విద్యార్థి చికిత్స పొందుతున్నారని, స్కూల్ యాజమాన్యం, ట్రాన్స్‌పోర్ట్ వారికి కౌన్సిలింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి సీసీ ఫుటేజ్ చూస్తే ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కన పడిందన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు అయ్యే వైద్యం ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందని వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.

# మహాధర్నాను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై.ఎస్.భద్రం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 27, 28 తేదీలలో రెండు రోజులపాటు విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ వై.ఎస్.భద్రం పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ కోడుగంటి గోవింద రావు భవనంలో జరిగిన రైతు, కార్మిక సంఘాల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాసు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరుబిల్లి శంకర్రావు, మత్తురితి సూరిబాబు తదితరులు మాట్లాడారు. మోడీ ప్రభుత్వం రైతాంగ, కార్మిక వ్యతిరేక ప్రభుత్వమన్నారు. ఈ దేశంలో వ్యవసాయ

రంగాన్ని ఆదానీ, అంబానీలకు చెందిన కార్పొరేట్ సంస్థలకు అప్పగించి, రైతులను కూలీలు కన్నా హీనంగా మార్చేందుకు మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కార్మికులు పోరాడి, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్స్‌గా కుదించి, కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేస్తున్నారన్నారు. విజయవాడలో జరిగే మహాధర్నాలో పెద్ద సంఖ్యలో రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# జగన్ ప్రభుత్వంలో దళారి వ్యవస్థకు చోటు లేదు

## ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర - ఆనందపురం: మండలం గొట్టిపల్లి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం భీమిలి యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట జగన్, సర్పంచ్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో గొట్టిపల్లి పంచాయతీ భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సుడిగాలి పర్యటన చేశారు. 483 ఇళ్లను సందర్శించి పథకాలను వివరించారు. గొట్టిపల్లి పంచాయతీలో గల ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, యాతపేట, గొట్టిపల్లి కళ్లాలులో దీర్ఘకాలిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడపా లవరాజు, ఆర్ఐ మణికంత, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, సర్పంచ్ గంటా జగదీశ్వరరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్, బంటుపల్లి మని శంకర్ నాయుడు, భీమిలి యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట జగన్, మార్కెట్ డైరెక్టర్ రౌతు శ్రీను పాల్గొన్నారు.

# జేకేసీ స్పందనకు ఫిర్యాదుదారులు కరువు

## పద్మనాభంలో తూతూ మత్రంగానే స్పందన

విశాలాంధ్ర - పద్మనాభం: కాళ్ళు అరిగేలా అనేకసార్లు ఫిర్యాదులు చేసినా పరిష్కారం దొరకకపోవడంతో జగనన్నకు చెబుదాం ఫిర్యాదుల ప్రత్యేక శిబిరానికి స్పందన నామ మాత్రంగానే ఉంది. పద్మనాభం మండలంలోని 22 గ్రామ పంచాయతీలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి ప్రచారం లేకపోవడంతో ఫిర్యాదుదారులు కరువయ్యారని తెలుస్తుంది. స్పందన కార్యక్రమం మండల కాంప్లెక్స్‌లో ఉన్న వెలుగు కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతోపాటు కలెక్టర్ మల్లికార్జున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సుమారు 15 పంచాయితీలు నుండి స్వల్పంగా ఫిర్యాదులు అందినట్లు అధికారుల నివేదిక తెలియజేస్తుంది. కేవలం 72 దరఖాస్తులే వచ్చినట్లు స్థానిక తహశీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఇందులో 32 దరఖాస్తులు రెవెన్యూ శాఖకు చెందినవి కాగా, 45 ఫిర్యాదులు ఇతర శాఖలు ఇతర సమస్యలపై వచ్చినట్లు వివరించారు. రేవిడి పంచాయతీ పరిధిలో ఉన్న రౌతుల పాలెం గ్రామానికి చెందిన పి.ఈశ్వరరావు నాలుగు సంవత్సరాలుగా వికలాంగుల పింఛన్ అందలేదని ఫిర్యాదు చేశారు. ఇతనికి స్ట్రోక్ రావడంతో కాళ్ళ చేతులు చచ్చుబడి పూర్తిగా వికలాంగుడు అయినప్పటికీ పింఛన్ ఇవ్వలేదని వాపోయారు. అనంతవరం సర్పంచ్ జి.వెంకట్ లక్ష్మి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, లింకు రోడ్లు వేయాలని వీటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆమె ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జెసి విశ్వనాథన్, ఆర్డీవో భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్‌తోపాటు జిల్లాస్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ క్రీడా మైదానంలో ప్రైవేటు వాహనాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం ప్రైవేటు వాహనాల స్టాండ్‌గా మారింది. దీనిపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. హెటెరో డ్రగ్స్ పరిశ్రమ బస్సులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలు, ఇతర పరిశ్రమకు చెందిన బస్సులు క్రీడా మైదానంలో ఉంచి వాహనాల స్టాండ్‌గా ఉపయో గిస్తున్నారు. ఇక్కడ నిలుపుదల చేస్తున్న వాహనాల వలన ఆటలు ఆడుకునేందుకు క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసుకునే వారి కోసం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు సుమారు లక్ష రూపాయలు ఖర్చుతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయగా, మైదానంలో తిరుగుతున్న బస్సుల కారణంగా వాకింగ్ ట్రాక్ నాశనం అయింది. పరిశ్రమ బస్సులతో పాయకరావుపేట పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం తిరిగే పరిశ్రమ బస్సులతో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారు. ఒక బస్సు వెళ్లిందంటే దాని వెనుక ట్రాఫిక్ ఇబ్బందులు తప్పనిసరి అవుతుంది. పరిశ్రమ బస్సులు క్రీడా మైదానంలోనే కాకుండా, ఆర్టీసీ బస్టాండ్‌లోను, పాయకరావుపేట ప్రధాన రహదారికి ఇరుపక్కల, ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. క్రీడా మైదానంలో పెడుతున్న ప్రైవేటు వాహనాలను తొలగిం చాలని, క్రీడా మైదానానికి పెద్ద వాహనాలు వెళ్ళకుండా గేట్లు ఏర్పాటు చేయాలని, పట్టణంలో ఉన్న ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## కించాయిపుట్టులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: కించాయి పుట్టు గ్రామ పంచాయతీలో "వికసిత్ భారత్ సంకల్పయాత్ర" కార్యక్రమం నిర్వహిం చామని మండల అభివృద్ధి అధికారి కె.కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న పథకాలపై వివరించారు. ప్రతి శాఖకు సంబంధించిన పథకాలపై ప్రజలకు తెలియజేయడం జరుగుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, గౌరవ సర్పంచ్ సుభాష్ చంద్ర, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో దాకమర్రి గ్రామంలో అల్లు సూరి (25) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సూరి తండ్రి అప్పల నరసయ్య సమాచారం మేరకు పదో తరగతి చదివి ప్రస్తుతం పశువులు కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. ఈ మధ్యనే వివాహ సంబంధాలు చూస్తున్నట్లు తండ్రి తెలిపారు. కాగా బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఉరి వేసుకొని సూరి చనిపోయినట్లు, సమాచారం అందుకున్న భీమిలి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరీష్ తెలిపారు.

## స్కూల్ ఆటోలు తనిఖీ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని పాఠశాల విద్యార్థులను తీసుకు వెళుతున్న ఆటోలను ఎస్.రాయవరం ఎస్సై పొన్నాడ ప్రసాదరావు తనిఖీ చేశారు. విశాఖపట్నంలోని జరిగిన ప్రమాదం నేపథ్యంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడ్డరోడ్డు తదితర గ్రామాల్లో ప్రైవేట్ పాఠశాల నుండి వెళ్తున్న ఆటోలు ఆపి తనిఖీ చేశారు. పరిమితికి మించి విద్యార్థుల్ని తీసుకొని వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలను పంపించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తనిఖీ చేసిన ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లడంపై 11 ఆటోలకు 22 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా బాల వికాస్ దినోత్సవం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల శ్రీసత్యసాయి మందిరంలో భగవాన్ శ్రీసత్యసాయి 98వ జన్మదిన సందర్భంగా బాలవికాస్ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస్ విద్యార్థులచే నగర సంకీర్తన శ్లోకాలు, స్లోగన్‌లు చేయించారు. అనంతరం మాడు గులలోని 30 ఆటోలకు స్వామి వారి స్టిక్కర్స్‌ను అతికించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ గురువులు మామిడి చంద్రకళ, సిహెచ్.సరస్వతి, సమితి ప్రతినిధులు పుట్టా బలరాం, కోడూరు రాజుకొండ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - అనంతగిరి: ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు అనంతగిరి ఎస్సై కరకరము తెలిపారు. ఘాట్ రోడ్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో పలు పటిష్టమైన చర్యలు తీసుకుంటు న్నామని ఆయన తెలిపారు. చిలకల గడ్డలో బుధవారం ప్రయాణికులకు వాహన చోదకులకు ప్రమాదాలు నివారణపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా చిలకలగడ్డ మొదలుకొని వెంకయ్యపాలెం వరకు జాతీయ రహదారిగా మార్పు చెంది రోడ్డు వెడల్పు అధికం కావడంతో వాహనాలు మితిమీరిన వేగంతో ప్రయాణించి ప్రమాదాలకు గురవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, చిలకల గడ్డ సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ అనిల్, మహిళా పోలీస్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సంత ప్రారంభానికి ఆహ్వానం ఏది...?

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మార్కెటింగ్ యాడ్ కమిటీకి ఎటువంటి సమాచార ఆహ్వానం లేకుండా సంత ప్రారంభించడం సరికాదని అరకు నియోజకవర్గ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కే.రాజా రమేష్ బోస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ద్వారా మార్కెటింగ్ యాడ్‌కు సంబంధించి గౌరవ అధ్యక్షులుగా శాసనసభ్యులు ఉంటారని, నియోజక వర్గానికి చైర్మన్, 15 మంది డైరెక్టర్లు, నలుగురు స్పెషల్ ఆఫీసర్లతో కూడిన వ్యవస్థను కించపరిచే విధంగా వ్యవహరించడం తగదన్నారు. ఈ తరుణంలో గౌరవ అధ్యక్షులు, చైర్మన్ డైరెక్టర్లకు ఎటువంటి ఆహ్వాన సమాచారం లేకుండా మండలంలోని గుంటగన్నేల పంచాయితీ లక్క జంక్షన్లో మంగళవారం ఎమ్మెల్సీ చేత సంత ప్రారంభించడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ఈ సమా వేశంలో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF PRINCIPAL DISTRICT JUDGE VISAKHAPATNAM**
**E.P.115/2020 in O.S.283/2011**
Between:
**Kum. Padala Mahalakshmi** ...Plaintiff/D.Hr
And
**Smt. Kanoori Venkata Lakshmi** ...Defendant/J.Dr
**NOTICE**
To,
**Defendant/J.Dr:**
**Smt. Kanoori Venkata Lakshmi,**
W/o. K.S.N.Prasad, Hindu, female, aged 51 yrs, R/at Plot No.24 A, Flat No.13, AU out gate down, Visakhapatnam.
Whereas the Plaintiff / D.hr had filed the above Execution Petition E.P. 115/2020 in O.S. 283/2011 against you for the reliefs mentioned therein. Whereas, it is found to the satisfaction of Hon'ble Court that you have been evading consistently the receipt of summons/notice in the above proceedings. Hence the Hon'ble Court was pleased to direct substituted service of summons by way of paper publication. Take notice that in the above proceedings you are hereby directed to appear before the **Hon'ble Principal District Judge, Visakhapatnam** on **20-12-2023** at **10.30 A.M.** either in person or through an Advocate, failing which the hearing will take place in your absence.
(By order of the Hon'ble Court)
**YNS LAW CHAMBERS**
**Y. N. SRINIVAS, Y. SRI LAKSHMI & V. SANKARA RAO**
Advocates, Visakhapatnam

# గురునాథరావు ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు ఆశయాలను కొనసాగించే శక్తి సామర్థ్యాలు మంత్రి అమర్నాథ్‌కు ఉన్నాయని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. గురునాథరావు 22వ వర్ధంతి కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న గురునాధరావు విగ్రహానికి సుబ్బారెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుర్నాథరావు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎక్కడికి వెళ్లినా గురునాథరావు చేసిన మంచి కార్యక్రమాలను ప్రజలు చెప్పుకుంటూ ఉంటారని అన్నారు. గురునాథరావు విగ్రహం వద్ద నివాళులర్పించిన వారిలో మేయర్ హరి వెంకట కుమారి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఉపాధ్యక్షులు పీల ఉమా రాణి, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు జి.రవి రెడ్డి, పార్టీ కోశాధికారి బోదిలపాటి ఉమామహేశ్వరరావు, డిప్యూటీ మేయర్లు జియాని శ్రీధర్, కట్టుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, పార్టీ నాయకులు కేకే రాజు,సీతం రాజు సుధాకర్, నడింపల్లి కృష్ణంరాజు, అల్లంపల్లి రాజబాబు, యువశ్రీ, విశాఖ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివరామ కృష్ణ, పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం తదితరులు ఉన్నారు. మింది గ్రామం లోని హైస్కూల్ వద్ద ఉన్న గుడివాడ గురునాథరావు విగ్రహానికి మంత్రి అమర్నాథ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.

అలాగే స్కూలు ఆవరణలో ఉన్న గురు నాథరావు విగ్రహానికి కూడా అమర్నాథ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుడివాడ రామ్మూర్తి, 68వ వార్డు ఇంచార్జ్ గుడివాడ లతీష్, ఈటి శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనాలకు మరమ్మతులు

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని అంగన్వాడి కేంద్రాల్లో రెండో దశలో మంజురైన అంగన్వాడి కేంద్రాల్లో నాడు-నేడు పనులను అంగన్వాడి కమిటీల ఆధ్వర్యంలో నిర్మాణ పనులు చేపట్టాలని మహిళ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఏన్ సూర్యలక్ష్మి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో నాడు-నేడు పనులపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళ పోలీసులు, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలో అంగన్వాడి కేంద్రాలు నాడు-నేడు ద్వారా రూపు రేఖలు మారనుందని ఆమె అన్నారు. మండలంలోని 67 అంగన్వాడి కేంద్రాల్లో భవన మరమ్మతులు, విధ్యుత్ సౌకార్యం, మరుగుదొడ్లు తదితర పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఐసిడిఎస్ సీడీపీవో బాలచం ద్రమణి దేవి, ట్రైబల్ వెల్ఫేర్ ఏ ఈ ధ్రువ కుమార్, మండల విద్యాశాఖ అధికారి 2 కే.ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పెందుర్తి: శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.తారకేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లోవ్ డెంటల్ క్యాంప్ వైద్యులు డాక్టర్ బి.జోష్న ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి వివిధ రకాల దంత సమస్యలపై అవగాహన కల్పిస్తూ దంత పరీక్షలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. పాఠశాలలో ప్రతినెలా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో ఈనెల ఫిట్ ఇండియాలో భాగంగా దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ పోషకాహారంతో కూడిన ఆహారపు అలవాట్లు ఉండాలని సూచిం చారు. డాక్టరు జోష్నా మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే దంత పరిరక్షణ ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందానికి ఉత్తరాంధ్ర పాఠశాలల ఏజీఎం ఎంవి సురేష్, రీజనల్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఎస్‌వి గోవిందరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎం.ఆర్.వి.శేషగిరి, అసిస్టెంట్ డీన్ హఫసా, ప్రైమరీ ఇన్చార్జ్ ఎస్ రాజ్యలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ టి శోభ ఇతర ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన జేసీ

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం బోని రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో జెసి మాట్లాడుతూ వరి పంటలు కోతలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఈనెల 29వ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తహశీల్దార్ రామారావుతో బోని గ్రామంలో భూమి రీ సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ రామారావు, డిటి రాజేష్, ఏఎంసి వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, రైతులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: స్థానిక మండలంలోని కించుమండ నుంచి అరకులోయ వరకు టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కించుమండలో ప్రారంభమైన బైక్ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. వారికి స్థానిక గిరిజన మహిళలు పూలదండలు వేసి బియ్యంతో తిలకం దిద్ది స్వాగతం పలికారు.

గిరిజన సాంప్రదాయమైన డప్పు వాయిద్యాలు, గిరిజన దింసా నృత్యాలతో అక్కడి నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ మండల కేంద్రం మీదుగా అరకు సంత బయలు నుంచి అరకులోయ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు, టీఎన్‌టీయూసీ అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఎం.స్వామి, పార్లమెంట్ ఎస్టీ సెల్ కార్యదర్శి కే.సుబ్బారావు, జనసేన నాయకులు లక్ష్మణ్, రాందాస్, పార్లమెంట్ కార్యనిర్వహక సభ్యులు ప్రశాంత్, చిరంజీవి, సురేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పరిశీలించాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం: ఓటర్ల జాబితాను బిఎల్‌ఓలు క్షుణ్ణంగా పరిశీలన చేయాలని తహశీల్దార్ ప్రసాదరావు సూచించారు. బుధవారం తామరం సచివాలయంలో పోలింగ్ బూత్ నంబర్లు 249, 250, 251, బిఎల్‌ఓలతో సమావేశమై మాట్లాడారు. ముసాయదా ఓటర్లను పరిశీలించి తుదిజాబితా విడుదలకు సన్నాహాలు చేయాల న్నారు. ఓటర్ల అభ్యంతరాలను పరిశీలించి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ కృష్ణమూర్తి, విఆర్‌ఓ నూకరాజు, బిఎల్‌ఓలు జ్యోష్ణశ్రీ, మామిడి గోవింద పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన పెంకుటిల్లు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మండలంలో మంగళవారం కురిసిన వర్షానికి రంగిలి సింగి పంచాయతీ కింజెరు గ్రామానికి చెందిన పాంగి సిద్దేశ్వరరావు అనే నిరుపేద గిరిజనుడికి చెందిన పెంకుటిల్లు గోడ కూలిపోయింది. తలదాచుకోవడానికి ఉన్న ఒక్క ఇల్లు గోడ కూలిపోవడంతో వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని బాధిత గిరిజనులు కోరుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పంచాయతీ సిపిఎం నాయకుడు పి.మోహన్ దాస్ ఆ గ్రామంలో సందర్శించి కూలిపోయిన గృహాన్ని సందర్శించి పరిశీలించారు. తక్షణమే ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: వివిధ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహకారం ప్రభుత్వం నుంచి అందించాలని కోరుతూ పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వైసీపీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డికి వినతి పత్రం అందజేశారు. విశాఖలోని వైసిపి కార్యాలయంలో బుధవారం సుబ్బారెడ్డిని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కలుసుకొని నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. పాడేరు మండలం సలుగు గ్రామానికి చెందిన పూలం నూకరాజు వరి కోతల నిమిత్తం వెళ్తున్న క్రమంలో జరిగిన వ్యాన్ బోల్తా పడ్డ ప్రమాదంలో మృతి చెందారని, రెండు రోజుల క్రితం చింతపల్లి మండలం అన్నవరం గ్రామంలో అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి గెమ్మిలి నిత్య కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందించాలని కోరారు.

## వైఎస్ఆర్ బీమా నగదు అందజేత

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండల కేంద్రం వడ్డిగూడెం గ్రామ పంచాయతీ వి.ఆర్.పురం గ్రామానికి చెందిన ముత్యాల గంగారాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి వైఎస్సార్ బీమా క్రింద లక్ష రూపాయలు మంజూరైంది. ముందుగా 10 వేల

రూపాయలను స్థానిక సర్పంచ్ సోడి నర్సమ్మ, వైస్ ఎంపీపీ ముత్యాల భవాని చేతుల మీదుగా బుధవారం అందించారు. కార్యక్రమంలో మండల నాయకులు జేసీఎస్ మండల ఇంఛార్జ్ బొడ్డు సత్యనారాయణ, ముత్యాల గౌతమ్, ముత్యాల సుమన్, వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య, మహిళ పోలీస్ వాలంటీర్ బెతి సాయి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌వీ పాలెంలో వై నీడ్ జగన్

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం లోడగలవానిపాలెం సచివాలయం పరిధిలో జగనన్న మరల ఎందుకు రాష్ట్రానికి కావాలో తెలిపి ముందుగా జెండా ఎగరవేసి కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, ఎంసి చైర్మన్ సూర్యనారాయణ, వైఫ్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రావు, సర్పంచ్ లొడగల రాజేశ్వరి రమణ, ఎంపీటీసీ రైతు శ్యామల వెంకటరావు, పాండ్రంకి అప్పారావు, ఉదయ్ శంకర్, కార్యదర్శి అనురాధ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: సంక్షేమ పథకాలు, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనుల వివరాలు బోర్డు ఓపెనింగ్ చేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కోమటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బొడ్డ గోవిందా, జేసీస్ మండల కన్వీనర్లు వాడపల్లి రామచంద్ర రాజు, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్, బోండా గోవిందరాజులు, ప్రగడ శ్రీను, కోమటి రమాదేవి, ఆదారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థికాభివృద్ధికి సోపానాలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థికాభివృద్ధికి సోపానాలని ప్రధానమంత్రి అదనపు కార్యదర్శి అతీష్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆయన 5వ జోన్ పరిధిలోని అక్కయ్యపాలెం జగన్నాధపురం సమాఖ్య కమ్యూనిటీ హాల్లోను, 3వ జోన్ సీతమ్మధార ప్రియదర్శిని కమ్యూనిటీ హాల్ నందు స్వయం సహాయక సంఘ మహిళలతో ఏపీయూఎఫ్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ షా, జీవిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ తో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోగతిని సాధించుటకు, ఆర్థికంగా బలోపేతం చెందటానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతో సహకరిస్తాయని, వాటిని స్వయం సహాయక సంఘాల ద్వారా వినియోగిం చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ వి.విజయలక్ష్మి, జీవిఎంసి అదనపు కమిషనర్ ఎస్-ఎస్ వర్మ, పథక సంచాలకులు (యు సి డి) కె వి పాపునాయుడు, మెప్మా అధికారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల నడ్డి విరుస్తున్న జగన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: 75 వేల కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన బీసీల ద్రోహి జగన్ రెడ్డి అని అనకాపల్లి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన జిల్లా బీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో 44% శాతం బీసీలు ఉన్నవారికి 34% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేస్తే జగన్ రెడ్డి 24 శాతానికి కుదించి 16,800 వేల రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేసి బీసీల గొంతు కోస్తున్న పెత్తందారు జగన్ రెడ్డి అన్నారు. బీసీ పార్లమెంట్ అధ్యక్షులు గిరిజాల లక్ష్మణరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బీసీలకు 5000 మందికి విదేశీ విద్య, 1,50,000 స్టడీ సర్కిల్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 2,13,000 మందికి శిక్షణ ఇప్పించి 76000 మందికి ఉద్యోగాలు ఇప్పించగా, బెస్ట్ అవైలబుల్ స్కూల్‌ను వంటి పథకాలను రద్దుచేసి వారికి తీరని అన్యాయం చేశారన్నారు.

రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీల బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై రోజువారిగా దాడులు చేస్తూ 74 మంది బీసీలను హత్య చేయించి 800 మందిపై తప్పుడు కేసులు అన్యాయంగా పెట్టించి, మరో 3000 మందిపై దాడులకు పాల్పడ్డారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, బీసీ సెల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, జిల్లా నోబుల్ టీచర్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, రేసుపూడి రమణ, అద్దు శంకర్రావు, మల్ల లోవ కృష్ణ, కొత్తూరు గడప, విల్లూరి రమణబాబు, కోన శ్రీను, వేగి వెంకటరావు, బర్ల నాగరాజు, పెంటకోట ఆనందు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న రహదారి మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: కొక్కిరపల్లి మెయిన్ రోడ్ నుంచి బొడ్డగొంది వెళ్లే రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. గతంలో తారు రోడ్ వేసినప్పటికి గుత్తేదారు నిర్లక్ష్యం, కక్కుర్తితో నాణ్యత లోపించడమే ఇందుకు ప్రధానకారణంగా చెప్పవచ్చన్నారు. ప్రస్తుతం చూస్తే తారు రోడ్ వేసి సవత్సరం గడిచిన తర్వాత పూర్తి మెటల్ బయటకొచ్చి నూతనంగా వేస్తున్న రోడ్డులా కనిపించడం స్థానికులకు ఇంత నాణ్యత లోపం విస్మయం కలిగిస్తోందని జనసేనపార్టీ తరపున కిల్లో రాజన్ డిమాండ్ చేశారు.

ఈ గ్రామ సందర్శనలో జి.మాడుగుల మండల బూత్ కన్వీనర్ కొఅభాను ప్రసాద్, కార్యనిర్వహణ కమిటీ సభ్యులు తాంగుల రమేష్, చింతపల్లి మండల బూత్ కన్వీనర్ ఉల్లి సీతారామ్, వనబరంగి సాయి, ఎం సింహాచలం, శ్రీను, ఎస్.వడాల్, వంశీ పాల్గొన్నారు.

# జికెవీధిని కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - జీకేవీధి: జీకేవీధి మండలంలో వర్షాభావ పరిస్థితుల వలన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, జీకేవీధి మండల రైతాంగం తీవ్ర స్థాయిలో నష్టపోయారని, కావున జీకేవీధి మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించాలని మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జీకేవీధి మండలంలో గల 16 పంచాయతీలలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సమగ్ర సర్వే చేసి పంటల నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# హిందూ సాంస్కృతిక సమ్మేళనం విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - రాంబిల్లి: ప్రతీ గ్రామంలో హిందూ ధర్మంలోని కళలను ప్రదర్శించే వారినందరినీ మండల కేంద్రంలోని ఒక చోటి చేర్చి వారి వారి కళలను ప్రదర్శించటం, ఆ కళాకారులను సత్కరించు కోవటం జరుగుతుందని, మండలంలోని అన్ని గ్రామాల నుండి వచ్చేలా చూడాలని సమరసతా సేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. బుధవారం రాంబిల్లిలో కమిటీ సభ్యులు, పెద్దలతో సమావేశమై మాట్లాడారు. కార్తీక పౌర్ణమి రోజు చంద్రకిరణాల ద్వారా జాలువారే అమృతాన్ని వెన్నెలలో పాలను మరిగించి వాటిని సేకరించి అందరికీ పంచాలన్నారు. కొత్తపేట రెల్లికాలనీలో టిటిడి సహకారంతో సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయాన్ని సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, ఆలయ ఇంచార్జ్ ధర్మాన వరహా గోవిందరెడ్డి సందర్శించారు. డిశెంబరు 2న విగ్రహ ప్రతిష్ట జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి అప్పారావు, మండల కన్వీనర్లు సూరాడ నూకరాజు, చింతకాయల గగన్ కుమార్, ధర్మాన వరహా గోవిందరెడ్డి పాల్గొన్నారు.

# పాలరాతి బాలాంజనేయ విగ్రహం ఏర్పాటు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం కేజె.పురం కేజే పురం తెలకల దీపంలో బాల ఆంజనేయస్వామి ఆలయంకు ఆడారి సన్యాసినాయుడు, వెంకటలక్ష్మీ దంపతులు, కుటుంబ సభ్యులు కాశీలో తయారు చేయించిన పాలరాతి బాలాంజనేయ విగ్రహాన్ని అందించారు. కాశీ వెళితే కానీ దొరకని పాలరాతి బాలహనుమాన్ దర్శనభాగ్యం కేజె.పురం గ్రామస్థులకు అందించడంపై పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఆనందపురం: ఆంధ్ర యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ద్వితీయ సెమిష్టర్ ఫలితాలలో గాయిత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల డైరెక్టర్ బి.రామకృష్ణ తెలిపారు. డిగ్రీ ఫలితాలలో ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో గల కళాశాలల కంటే అత్యధిక శాతం 95% ఉత్తీర్ణతతో గాయిత్రి డిగ్రీ కళాశాల నమోదు చేసుకుందన్నారు. బీఎస్సీ కంప్యూటర్స్ విభాగంలో కంది జ్యోతి 9.04, బి.ఎస్సీ రసాయనశాస్త్ర విభాగంలో షిణగం కల్పన 8.6 మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. కళాశాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ దుక్క అప్పలరాజు అభినం దించారు. 8 పాయింట్లు కంటే అత్యధిక మార్కులు సాధించిన వారు 12 మంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి చంద్రబాబు సారధ్యం అవసరం

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ఖాయమని టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. గ్రేటర్ విశాఖ 92 వార్డు, పద్మనాభ నగర్‌లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నందవరపు సోములు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి రాష్ట్రం నోచుకోలేదన్నారు. నిరుద్యోగ యువత వేరే రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి గొల్లవిల్లి వెంకట్రావు, కంపర కనకరాజు, కంపర అప్పారావు, కట్ట పెంటయ్య, కంచిపాటి నాగరాజు, కంపర నర్సింగ్‌రావు, మదక భాస్కరరావు, వెంకటరమణ, గౌరీ ప్రసాద్, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు పరామర్శ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలో సంగం శరత్ జంక్షన్‌లో బుధవారం ఉదయం బేతని స్కూల్‌కి వెళుతున్న ఆటో ప్రమాదంలో తీవ్ర గాయాలతో క్షత గాత్రులైన ఏ.హాసినిప్రియ, డి.జి.గాయత్రి, బి.లక్ష్య తదితర విద్యార్థులను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో పరామర్శించారు. వైద్యం అందిస్తున్న వైద్యులు, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వారి ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ దేవుని ఆశీర్వాదాలతో పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు. క్షత గాత్రులైన పిల్లలు త్వరిత గతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. పట్టణ ప్రాంతాల్లో ఆటోలు, భారీ వాహనాలు పరిమితిని మించి స్పీడ్‌తో వాహనాలు నడపడం ప్రాణాంతకంగా మారుతున్నాయని అన్నారు. క్షత గాత్ర విద్యార్థులను పరామర్శించిన వారిలో మహారాణి పేట మండల విద్యాశాఖాధికారి పైడపు నాయుడు, జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి ఏ.ఆనంద్ తదితరులున్నారు.

## మత్స్యకారులకు న్యాయం చేస్తాం ఎంపీ మోపిదేవి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాజ్యసభ సభ్యులు, మత్స్యకార నాయకులు మోపిదేవి వెంకటరమణ అన్నారు. బుధవారం ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి గురైన బోటులను, మత్సకారులను ఆయన పరామర్శించారు.

అనంతరం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి వివరాలు తెలుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి బోటు ఎంత విలువ చేస్తే అందులో 80 శాతం ప్రభుత్వం చెల్లించేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న బోటు యజమానులకు మేలు జరుగుతుందన్నారు. పరిహారం త్వరగా అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు మాజీ మత్సకార చైర్మన్ కోలా గురువులు పాల్గొన్నారు.

## 25న కార్తీక దామోదర దీపోత్సవం

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఈ నెల 25న కార్తీక దామోదర దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చోడవరంలో మొట్ట మొదటి సారిగా శ్రీ కృష్ణ పరమాత్మకు అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో ఇస్కాన్ భక్తులచే దామోదర దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. 25 ఉదయం 6 గం.లకు తులసి పూజతో ప్రారంభం అవుతాయని, సాయంత్రం అనకాపల్లి హరే కృష్ణ మందిరం గురువులు శ్రీమాన్ దుర్లభ కృష్ణ ప్రభుదాస్ ప్రభూజి వారితో దామోదర వ్రత ప్రవచనములు వుంటాయని తెలిపారు. భక్తులు, పెద్దలు విజయవంతం చేయాలని కోరారు.

# విశాఖ నగరం పచ్చని పర్యావరణం

## ప్రధానమంత్రి అదనపు కార్యదర్శి అతీష్ చంద్ర

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగరాన్ని పర్యావరణంతో కూడిన పరిశుభ్ర నగరంగా తీర్చి దిద్దాలనే దృఢ సంకల్పంతో జీవీఎంసీ ప్రతిష్టాత్మకంగా ఎకో-వైజాగ్ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, విశాఖ నగరం ఒక పచ్చని పర్యావరణమని ,విశాఖ అందాలకు చెట్లు ఆభరణం లాంటివని ప్రధానమంత్రి అదనపు కార్యదర్శి అతీష్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆయన "గ్రీన్ మై స్ట్రీట్" కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 2వ జోన్ పరిధిలోని హనుమంతవాక జంక్షన్ వద్ద నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఏపీ.యు.ఎఫ్.ఐ.డి .సి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. జి.లక్ష్మి షా, జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయి కాంత్ వర్మతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరంగా విశాఖ ఎంతో అనుకూలమైనదని సువిశాలమైన విశాఖ నగరానికి తీరప్రాంతం ఒక మణిహారమని, విహార యాత్రికులు, సందర్శకులు, పర్యాటకులు విశాఖ నగరానికి ఎంతో మంది విచ్చేస్తూ ఉంటారని, వారందరికీ మంచి పర్యావరణంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు జీవీఎంసీ చేస్తున్న ఈకో వైజాగ్ కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణ ,కాలుష్య నియంత్రణ మొదలైన వాటికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రతిష్టాత్మకంగా ఎకో క్లీన్, ఎకో గ్రీన్, ఎకో బ్లూ, ఎకి జీరో ప్లాస్టిక్, ఎకో జీరో పొల్యూషన్ అనే ఐదు అంశాలతో కూడిన "ఎకో వైజాగ్" అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి, ఎకో క్లీన్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ మై స్ట్రీట్ అనే నినాదంతో విశాఖ నగరంలో సుమారు పదివేల మొక్కలను నాటేందుకు జీవీఎంసీ కమిషనర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు, ఎస్ ఎస్ వర్మ, డాక్టర్ వి. సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, డిడిహెచ్ దామోదరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పాపునాయుడు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, కార్పొరేటర్లు కోరుకొండ స్వాతి దాస్, అక్రమాని రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా నిలిచిన కోరుకొండ-వీరవరం రహదారి పనులు

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని బలపం పంచాయతీ పరిధిలోని కోరుకొండ - వీరవరం రహదారి పనులు అర్ధంతరంగా నిలిచిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు రహదారి రవాణా సమస్యలతో సతమతమవుతున్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ ల సమన్వయంతో గత నెలలో కోరుకొండ నుంచి తూరుమామిడి, బూరుగుబయలు మీదుగా వీరవరం వరకు రహదారి నిర్మించాలని పనులు ప్రారంభించి రహదారికి ఇరువైపులా మట్టి తవ్వకాలు చేపట్టారు. కోరుకొండ, లింగాలగుడి సమీపంలో నిర్మాణంలో ఉన్న రహదారి పనులను గుత్తేదారుడు అర్ధాంతరంగా నిలిపివేసిన పనులను పునః ప్రారంభించలేదు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి, రవాణా సౌకర్యాలతో పాటు విద్య, వైద్యం, విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టర్ అధికారి అభిషేక్ అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుడితే గుత్తేదారులు పనులు ప్రారంభించి, పూర్తి

చేయకుండా పనులను మధ్యలో నిలిపి వేయడంతో ఆ గ్రామాలు, అభివృద్ధికి దూరంగా ఉండవలసిన ఆవశ్యకత ఏర్పడుతుంది. ఈ రహదారి పనులు పూర్తిచేస్తే సుమారు 7 గ్రామాలకు రహదారి సౌకర్యం కలిగిన భాగ్యం అవుతుందని, జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఈ రహదారి పనులు పూర్తి అయ్యేందుకు కృషి చేయాలని తూరుమామిడి, బూరుగుబయలు, వీరవరం, కుదుముల గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇళ్ల స్థలాల జీవోలో సవరణలు చేయండి

## సమాచార శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణకు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ వినతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ విడుదల చేసిన జీవో ను సవరించాలని కోరుతూ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ కు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. జీవో నంబర్ 535/2023లో ఉన్న కొన్ని నిబంధనలు కారణంగా అత్యధిక శాతం మంది జర్నలిస్టులు ఎటువంటి లబ్ధి పొందలేరని ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. ఒక ప్రైవేట్ హోటల్‌లో బుధవారం ఆయనను కలిసిన సొసైటీ ప్రతినిధులు జీవోలో ఉన్న కొన్ని నిబంధనలను సడలించాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి రీత్యా 60 : 40 ప్రాతిపదికన రూపొందించిన నిబంధనను అందరికీ అనువుగా ఉండేలా 90:10 నిష్పత్తిలో చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భార్య పేరున గాని భర్త పేరున గాని ఇళ్ల స్థలం, ఫ్లాట్ ,ఇల్లు ఉంటే అనర్హులని ప్రకటించడం వలన ఎనభై శాతానికి పైగా జర్నలిస్టులు నష్టపోతారని వివరించారు. ఈ నిబంధనను తొలగించేలా కృషి చేయాలని కోరారు.2023లో అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు గతంలో వున్న అక్రిడేషన్ల సీనియార్టీ ప్రాతిపదికన ఇళ్ల స్థలాల కేటాయింపునకు అర్హులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఇటీవల కాలంలో జగనన్న ఇళ్ల పథకంలో గాని, టిడ్కో ఇళ్లు కానీ పొందినవారు వాటిని రద్దు చేసుకొంటే జర్నలిస్ట్ సైట్స్ కి అర్హులుగా ప్రకటించేలా సవరణ చేయాలని కోరారు.విశాఖ నగరానికి దగ్గర్లో , నివాసయోగ్యం ఉన్నచోట స్థలాల కేటాయింపు జరిగేలా చూడాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 నిబంధన అమల్లో ఉన్నందున అక్కడ పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎదురవుతున్న అడ్డంకుల నేపథ్యంలో మైదాన ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి ని కోరారు.

సొసైటీ ప్రతినిధులు తీసుకువచ్చిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ హామీ ఇచ్చారు. జీవో నెంబర్ 535లో ఎదురవుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో ఈ విషయాలపై చర్చిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు జి .జనార్ధన్ రావు, అధ్యక్షుడు బి. రవికాంత్, ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర రావు,సహాయ కార్యదర్శి ఎం.చిట్టిబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొప్పన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి తోటలు ధ్వంసం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు మండలంలో గల మారుమూల పంచాయతీలలో వలు గ్రామాల ఏఓబీ సరిహద్దు ప్రాంతంలో బుధవారం గ్రేహౌండ్స్ పోలీసుల సహకారంతో భారీగా గంజాయి తోటలను ధ్వంసం చేసినట్లు స్థానిక

ఎస్ఐ కె.రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లక్ష్మిపురం, బుంగాపుట్, బరడ, బాబుసాల, రంగబయలు పంచాయతీలకు చెందిన గడ్డిబంద, తుమ్మిడిపుట్టు, సంగంవలస, కొసొంపుట్టు, గునసెల్మ, బొడ్డపుట్, బరడ, దాబుగూడ, కర్లపొదోరు, డెంగచెలమ, డెంగము, మోంజగూడ, అర్లోయిపుట్, జాడిగూడ తదితర గ్రామాల్లో సాగు చేస్తున్న సుమారుగా 22 ఎకరాలు మేర గంజాయి మొక్కలను గుర్తించారు. గ్రేహౌండ్స్ పోలీసుల సహకారంతో స్థానిక ఎస్ఐ రవీంద్రతో పాటు పోలీసులు కొన్ని కిలోమీటర్ల మేర అటవీ మార్గల్లో నడిచి వెళ్లారు. సుమారు 35 ఎకరాల్లో సాగైనా గంజాయి మొక్కలను నరికి వేశారు. నరికిన గంజాయి మొక్కలు ఒకచోట చేర్చి నిప్పంటించి తగలబెట్టారు. కేసుల నమోదుకై పాడేరు ఏసీఈబీ పోలీసులకు తెలిపినట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో చట్టవ్యతిరేక గంజాయిని సాగు చేస్తే కేసులు నమోదు చేస్తామని గిరిజనులను ఆయన హెచ్చరించారు. గంజాయిని పూర్తి స్థాయిలో నిషేధించడానికి ప్రభుత్వ లక్ష్యమని ఎక్కడ సాగు చేస్తున్నారన్న విషయం తెలిసినప్పటికీ తప్పకుండా వెళ్లి ధ్వంసం చేస్తామని ఈ పంట సాగుకి దూరమై ప్రత్యేకమైన పంటలు వేసుకోవాలని ఆయన అన్నారు. ఈ దాడుల్లో స్థానిక పోలీసులు, గ్రేహౌండ్స్ పోలీసులు పాల్గొన్నారు.

# ఏఎల్ పురంలో వై నీడ్స్ ఏపీ జగన్

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత అధ్యక్షతన

నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటిసి సుర్ల వెంకటగిరి బాబు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందే ప్రతి రూపాయి లబ్ధిదారులకు చేకూరాలని ఉద్దేశంతోనే అక్క చెల్లెలు అకౌంట్లో నేరుగా డబ్బులు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, ఎంపీడీవో డేవిడ్ రాజ్, మాజీ సూపర్ సర్పంచ్ లగుడు మురళీకృష్ణ, ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రఘు పాల్గొన్నారు.

# 24 నుండి అమేజాన్ మూడవ ఎడిషన్ 'ద బ్యూటీ సేల్'

విశాలాంధ్ర - విశాఖ సిటీ: నవంబర్ 24 నుండి 26 వరకు అమేజాన్ బ్యూటీ పై అమేజాన్ వారి ద బ్యూటీ సేల్ లో రియల్ ప్రొఫెషనల్ సహకారంతో మేబిలైన్ ద్వారా అందించబడుతుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. లగ్జరీ బ్యూటీపై 50 శాతం వరకు తగ్గింపుతో మీకు ఇష్టమైన బ్యూటీ ఉత్పత్తులపై 60 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు అన్నారు. ఈ సంవత్సరం అమెజాన్ నుంచి, 'ది బ్యూటీ సేల్' అందాన్ని ప్రేమించే వారి విభిన్న అవసరాలు ప్రాధాన్యతలను తీర్చడానికి రూపొందించబడిందన్నారు.

# మృతుని కుటుంబానికి తక్షణ సాయం అందజేత

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల సంతబయలు వీధికి చెందిన పాంగి ఈశ్వర బాబు (31) కడుపునొప్పితో పాడేరు జిల్లా ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ మృతి చెందారు. మృతుని తండ్రి రాముకు తక్షణ

సహాయం క్రింద 10 వేల రూపాయలు వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో బుధవారం మృతుని స్వగృహంలో అందజేశారు. మిగిలిన 90,000 రూపాయలు నామిని ఎకౌంటు లోజమ చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సిర్గం భాగ్యవతి, కించైపుట్టు వెల్ఫర్ అసిస్టెంట్ కే.మచ్చు బాబు, వైసీపీ నేతలు జగబంధు, జి.సన్యాసిరావు, జనం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగోశాలమ్మ తల్లి ఆలయానికి విరాళం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం కాశీపురం గ్రామంలో వెలిసియున్న శ్రీగోశాలమ్మ తల్లి నాలుగో వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రాయపరెడ్డి కృష్ణ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీకి సభ్యులు సేనాపతి సముద్రంకు రూ.10116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జాజిమొగ్గల రాము, జాజిమొగ్గల అప్పారావు, జాజిమొగుల మంగలక్ష్మి, జనసేన నాయకులు పదాల చాణిక్య, తరుణ్ కృష్ణరావు, ప్రసాద్, జాజిమొగ్గల చిరంజీవి, సేనాపతి కృష్ణారావు, ప్రసాద్, బడ్డి లోకేష్, బడ్డు రమణబాబు, గంగరాజు బడ్డు వెంకట్రావు, బడ్డి మోహన్, జాజిమెగ్గల శ్యామ్, సేనాపతి బాలరాజు, లోకేష్, రవణబాబు, విరోధి గణేష్, పేలురు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం జగన్మోహన్ రెడ్డిపై కేసులు నమోదు చేయాలి

## తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన రాబోయే జన్మదినం అంటే డిసెంబర్ 21వ తేదీన జైలులో జరుపుకుంటారని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. ఎందుకంటే రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా.. వలంటీర్ల సాయంతో తొలగించిన ముఖ్యమంత్రి ప్రధాన నిందితుడని రామ్ ఆరోపించారు. ఇదే విషయమై ఆయన గాజువాకలో మీడియాతో మాట్లాడుతూ.. వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎన్నికలలో ఓడిపోతానని భయం పట్టుకుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఎవరైతే పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారో వారిని వాలంటీర్ల సాయంతో గుర్తించి వారి ఓట్లను తొలగించాలన్నారు. ఈ దుస్థితి ఒక్క విశాఖపట్నంలోనే లేదని.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జరగాయని రామ్ తెలిపారు. రాష్ట్రంలో మొత్తం ఓట్లు అన్నింటిని రద్దుచేసి.. నూతనంగా ఓటర్ల జాబి తాను తయారు చేయాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. కాగా ఓట్ల తొలగింపు అక్రమాలకు సంబంధించి.. తన వద్ద సాక్ష్యా ధారాలు ఉన్నాయని, వాటిని రాష్ట్రపతికి మాత్రమే అందజేస్తానన్నారు. ప్రజలను మోసానికి ద్రోహానికి గురిచేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై సెక్షన్ 124 ఎ, సెక్షన్ 409 ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు రాష్ట్రంలో అక్రమంగా ఓట్ల తొలగింపు ప్రక్రియకు సంబంధించిన విషయాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.విష్ణుకుమార్ రాజుకు వినతిపత్రం అందజేశారు.

# టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్

విశాలాంధ్ర- విశాఖ సిటీ: గ్లోబల్ ఇంజనీరింగ్ మరియు ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ డిజిటల్ సర్వీసెస్ కంపెనీ, టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ను 60,850,278 వరకు ఈక్విటీ షేర్ల ("ఆఫర్") వరకూ తెరువాలని ప్రతిపాదించింది. బుధవారం న ఈ ఐపిఓ తెరువ బడుతుంది. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ శుక్రవారం, నవంబర్ 24, 2023. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ అనేది బిడ్/ఆఫర్ ప్రారంభ తేదీకి ముందు ఒక పని దినం, అంటే నవంబర్ 21, 2023 మంగళవారంన తెరుస్తారు. ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ప్రతి ఈక్విటీ షేరుకు రూ. 475 నుండి రూ. 500 మధ్య నిర్ణయించబడింది. కనీసం 30 ఈక్విటీ షేర్లు మరియు 30 ఈక్విటీ షేర్ల గుణిజాలకు బిడ్లు వేయవచ్చు. కంపెనీ యొక్క ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌లో నగదు కోసం 60,850,278 ఈక్విటీ షేర్ల వరకు అమ్మకానికి ఆఫర్ ఉంటుంది. ఆఫర్‌లో (%ఖ%) టాటా మోటార్స్ లిమిటెడ్ ద్వారా 46,275,000 వరకు ఈక్విటీ షేర్లు విక్రయించబడతాయి.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి కె.కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో ఎంఈవో కె.కృష్ణమూర్తి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలో గల వనుగుమ్మ, అసరడ, పూలబంద, టోంగికోట, బూసిపుట్ సూతిగూడ గ్రంం ఎంపిపి పాఠశాలలను ఎంఈవో సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.

మధ్యాహ్న భోజన పథకం అమలు, జగనన్న విద్యా కానుక సరఫరా, టీచర్స్ ఫేషియల్ అటెండెన్స్, విద్యార్థుల ఆన్లైన్ హాజరు, నాడు నేడు పనులు, ఉపాధ్యాయుల పనితీరుపై ఆయన పరిశీలించారు. ఈ తనిఖీల్లో సిఆర్పిలు హరి, ఎం.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ పబ్లిక్ ఆఫర్ ప్రారంభం

విశాలాంధ్ర- విశాఖపట్నం: ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (కంపెనీ), నవంబర్ బుధవారం ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్ను ప్రారంభించింది. ప్రతి ఒక్కటి రూ5,930.00 మిలియన్ల రూ593 కోట్లు వరకు ముఖ విలువ కలిగిన రూ 5 ఈక్విటీ షేర్ల ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఆఫర్లో రూ 90.00 మిలియన్ల రూ292 కోట్లు (తాజా ఇష్యూ) వరకు ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ మరియు ఛ 3,010.00 మిలియన్ల వరకు అమ్మకానికి ఆఫర్ ఉంటుంది (ఆఫర్ ఫర్ సేల్ మరియు తాజా సంచికతో పాటు, ఆఫర్). కంపెనీ, బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లతో సంప్రదించి, నగదు పరిశీలన కోసం ఈక్విటీ షేరు రూ. 304.00 (ఈక్విటీ షేర్కు ఛ299.00 ప్రీమియంతో సహా) ఇష్యూ ధరలో 2,401,315 ఈక్విటీ షేర్ల ప్రీ-ఐపిఓ ప్లేస్మెంట్ను చేపట్టింది. రూ730.00 మిలియన్ రూ73 కోట్లు, నవంబర్ 10, 2023న 292 కోట్లు. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ మంగళవారం, నవంబర్ 21, 2023. ఆఫర్ చందా కోసం నవంబర్ 22, 2023 బుధవారం తెరవబడుతుంది మరియు శుక్రవారం, నవంబర్ 24, 2023న ముగుస్తుంది.

# 28 నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర - జీకేవీధి: ఈ నెల 28 నుంచి విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభమౌతుందని జీకేవీధి ఎంపిడిఒ ఉమామహేశ్వరారావు తెలిపారు. గురువారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్షిత్ భారత్ కార్యక్రమంపై చర్చించారు. అనంతరం ఈ నెల 20 నుంచి డిసెంబరు 30 వరకు జరిగే కులగణన సర్వేపై పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జెర్రెల, సంకాడ, రింతాడలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో వంచులలో ప్రారంభిస్తామన్నారు. రింతాడ,

సంకాడలకు చెందిన క్లాప్ మిత్రలకు జీతాలు జమా అయ్యాయని, మరో ఏడు సచివాలయాలు త్వరలో అప్‌లోడ్ చేస్తామని, దీంతో వారికి కూడా అమౌంట్ జమ అవుతుందన్నారు.

# ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియాతో అమెజాన్ ఇండియా ఎంఓయూ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అంతర్గత జలమార్గాల ద్వారా కస్టమర్ ప్యాకేజీల రవాణాకు నాంది పలికేలా అమెజాన్ ఇండియా, పోర్ట్‌లు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక ఎం ఓ యు పై సంతకం చేశాయి. దీనితోభారతదేశంలో తన రవాణా విధానాన్ని బలోపేతం చేయడంలో తన దీర్ఘకాలిక నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఇన్‌ల్యాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్‌ను ఉపయోగించిన దేశంలోనే మొట్టమొదటి ఇ-కామర్స్ కంపెనీగా అమెజాన్ ఇండియా అవతరించింది.

ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తో సహకారం అనేది అంతర్గత జలమార్గాలను సరసమైన, స్థిరమైన రవాణా మార్గంగా ఎక్కువగా ఉపయోగించాలనే గౌరవ ప్రధాన మంత్రి దృష్టి కోణానికి అనుగుణంగా ఉంది.

# పాఠశాల భవనంపై నుండి పడ్డ విద్యార్థిని

విశాలాంధ్ర - మల్కాపురం: అదుపు తప్పి స్కూల్ బిల్డింగ్‌పై నుండి పడిపోయిన విద్యార్థిని బుధవారం జరిగిన హఠాత్ ఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీహరిపురం భాష్యం స్కూల్ చదువుతున్న విద్యార్థి స్కూల్ పైనుంచి పడిపోయిన ఘటన చోటు చేసుకోవడంతో స్కూల్ సిబ్బంది వైద్య చికిత్స కోసం సెయింటెన్స్ హాస్పిటల్‌కి తరలించారు. దీనిపై మల్కాపురం పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఆరా తీశారు. స్కూల్ వద్ద భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు విశ్వసనీయ సమాచారం మేరకు హాస్పిటల్‌కు గాయపడి విద్యార్థిని తరలించినట్లు తెలుస్తుంది. దీనిపై వివరాలు ఇంకా తెలుగు రావాల్సి ఉన్నాయి.

# ఏఓబీలో భారీ డంప్ స్వాధీనం

విశాలాంధ్ర - సీలేరు: ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో మావోయిస్టులకు చెందిన భారీ డంపును ఒడిస్సా డిస్టిక్ వాలంటరీ ఫోర్స్, స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ స్వాధీనం చేసుకున్నాయి. ఏఓబిలో మత్తిలి పోలీస్‌స్టేషన్ పరిధిలో గల

కిరిమితి తులసి అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా పోలీసులు లక్ష్యంగా మందు పాత్రలను పాతారు వీటిని స్వాధీనం చేసుకొని ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా మావోయిస్టులకు చెందిన డంప్ దొరికింది వీటిలో జెలిటిన్ స్టిక్స్ 150, స్టీల్ క్యారేజీ మందు పాత్రలు 13, దేశవాళీ తుపాకీ, ఫీజ్ వైరు తదితర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# సముద్రతీర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : సముద్రతీర ప్రాంతమైన పూడిమడక గ్రామంలో మెరైన్ పోలీసులు ప్రమాద హెచ్చరిక బోర్డులు బుధవారం ఏర్పాటు చేశారు. మెరైన్ ఎస్ఐలు మాట్లాడుతూ హెటిరో గ్రూప్ సంస్థ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన బోర్డులను కొత్తపట్నం నుండి తంతడి తీరం వరకు 25 బోర్డులను ఏర్పాటు చేశామన్నారు . ఈ కార్యక్రమంలో మెరైన్ ఎస్ఐలు మల్లేశ్వరరావు, స్వీటీ , ఏఎస్ఐ రాజు సిబ్బంది నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కుల గణన అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఈ నెల 27 నుంచి చేపట్టబోయే కుల గణన అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, ఆ దిశగా వాలంటీర్లను అప్రమత్తం చేయాలని జాయింట్ కలెక్టర్ కె. ఎస్. విశ్వనాథన్ వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. సర్వే మొత్తం వాలంటీర్ యాప్‌లోనే జరుగుతుందని అత్యంత కచ్చితమైన వివరాలు సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ సేకరించే వివరాల ఆధారంగానే భవిష్యత్తులో పాలసీ విధానాలు ఉంటాయని కావున జాగురూకత వహించాలని చెప్పారు. సామాజిక కుల గణనపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సంబంధిత మాస్టర్ ట్రైనర్ల శిక్షణ సదస్సులో జాయింట్ కలెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు. 27వ తారీఖు ఉదయం 5.00 గంటలకు సర్వే ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. సర్వే ప్రారంభం నాటికి వాలంటీర్ల ఖాళీలను భర్తీ చేసేయాలని ఆదేశించారు. ఎక్కడైనా వాలంటీర్లు లేనట్లయితే సమీప వాలంటీర్‌కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. వాలంటీర్ సీఎఫ్ఎంఎస్ ఐడీ ద్వారా మాత్రమే లాగిన్ అవ్వాల్సి ఉంటుందని వివరించారు. కుటుంబ వివరాలు సేకరించిన తర్వాత సంబంధిత కుటుంబ సభ్యులు, వాలంటీర్ తప్పకుండా ఈ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కులం, ఉప కులానికి సంబంధించిన ఆధారాల కోసం ఎవరినీ డిమాండ్ చేయరాదని జేసీ పేర్కొన్నారు.

ప్రతి ఒక కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవటమే ప్రధానంగా సర్వే జరుగుతుందని, సంబంధిత వివరాలను అత్యంత కచ్చితంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ లోగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో శిక్షణ శిబిరాలు నిర్వహించి సర్వే నిర్వహించే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని చెప్పారు. సర్వే సజావుగా జరిగేలా, సందేహాలను నివృత్తి చేసేలా జిల్లా, జోనల్, మండల స్థాయిలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుత సర్వేలో సేకరించే వివరాల ఆధారంగా భవిష్యత్తులో ఎలాంటి ధృవీకరణ పత్రాలు జారీ చేసే అవకాశం ఉండదని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని జేసీ నొక్కి చెప్పారు. శిక్షణ సదస్సులో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, సీపీవో శ్రీనివాసరావు, సర్వే నోడల్ అధికారి పూర్ణిమా దేవి, సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల అధికారులు, ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్ విభాగాల అధికారులు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.